
# రా + మ = రామ

కామన శర్మ

శారద తన ఇ-మెయిల్ తెరిచిందది. పద్మనుంచి ఉత్తరం వచ్చింది.

"నా కూతురు ఇల వారం రోజులుగా ప్రయోగాలు చేసి అలిసిపోయి నిద్రపోతోంది. దానికి ఉన్నవన్నీ సైంటిస్టు జీన్సే. తన బుర్రతో గోడను దొలుచుకుంటూ పక్కగదిలోకి వెళ్ళాలని దాని ప్రయత్నం. మొదట క్లాక్‌వైస్‌గా తిరుగుతూ డ్రిల్ చేద్దామని చూసింది. తరువాత ఏంటీక్లాక్ వైస్ రొటేషన్ ప్రయత్నించింది. ఆ రెండు ప్రయోగాలు సోమవారం ఫెయిల్ అయ్యాయి. అప్పుడు వారంలో అన్ని మిగిలిన దినాలు అంటే మంగళవారం నుంచి ఆదివారం వరకు ఆ ప్రయోగాలు రిపీట్ చేసింది. దానికి సాధ్యం కాలేదు. అది నా మంచం మీదనుంచి కిందకి దిగటం దొర్లటం ద్వారా సాధ్యమా అని నిర్ధారించడానికి ప్రయోగాలు మొదలుపెడ్తుందేమో అన్న భయం వేసి ఇవాళ క్రిబ్ కొన్నాను- పద్మ"

ఆ ఉత్తరం చదివిన ఇల దొడ్డమ్మ శారద, "అమ్మా! ఇల పాకడానికి ప్రయత్నం చేస్తోందిట" అని



వంటింట్లో ఉన్న తల్లికి వినిపించేలా కేకపెట్టింది.

శారద తల్లి కూరని కలియబెడ్తున్న గరిటని కూర రుచి తెలుసుకోవాలని వదిలిపెట్టి, మనవరాలి దొడ్డ గుణాలు తెలుసుకోవాలని, కంప్యూటర్ గదిలోకి వెళ్లింది. పద్మ రాసిన ఉత్తరం చదువుకొని మురిసిపోయింది.

''అన్నట్టు నిన్న గౌతమ్ కంప్యూటర్ మీద కాస్సేపాడుకొని వచ్చి ''అమ్మమ్మా! ఇల ఈజ్ ట్రైయింగ్ టు డ్రిల్ త్రూ ది వాల్! అన్నాడే శారదా! పద్మ ఉత్తరం నిన్ననే వచ్చిందా?'' అని అడిగింది అమ్మమ్మ.

''లేదే! ఇవాల్టి తేదీయే వేసి ఉంది ఉత్తరం మీద'' అంది శారద. అయితే గౌతమ్‌కి ఈ విషయం నిన్ననే ఎలా తెలిసింది?

''స్క్రీన్ సేవర్‌గా గౌతమ్ వాడి చెల్లెలు ఫొటో పెట్టాడులే! దాన్ని అడ్డదిడ్డంగా తిరిగేలా చేసి ఉంటాడు'' అనుకొంది శారద కొంచెం ఆలోచించి. లేకపోతే ఎక్కడో కెనడాలో ఉన్న చెల్లెలి ప్రయోగాలు వీడికెలా తెలుస్తాయి!

అందరు భోజనానికి కూర్చున్నారు. గౌతమ్‌కి సాంబారులోకి రోజూ అప్పడాలుండాలి. అందుకని అమ్మమ్మ కాల్చడానికి లేస్తుంటే,

'' ఇవాళ అమ్మ చిప్స్ తెచ్చిందిగా అవి నంచుకొంటాను'' అన్నాడు గౌతమ్.

శారద గౌతమ్‌కిష్టమని చిప్స్ తెచ్చింది కాని తెచ్చిన విషయం మర్చిపోయింది. వీడు నా బాగ్ తెరిచి చూసినట్టున్నాడు అనుకొని, లేచి వెళ్లి చిప్స్ పాకెట్ తెచ్చి టేబుల్‌మీద పెట్టింది.

''అమ్మా నా పెన్నెక్కడ పెట్టాను? నా నోట్స్ కనిపించడం లేదు'' అంటూ రోజూ తనని ఊదర కొట్టే వెధవకి వాడికి కావలసివన్నీ చక్కగా కనిపిస్తాయి అనుకొని శారద ఆమాటేపైకి అనేసరికి అందరూ నవ్వారు.

ఆదివారం వచ్చింది. శారద ఆఫీసులో పన్జేసే అమ్మాయి పెళ్లి ఆరోజు. ''కనీసం ఈరోజు కాస్త చీరకకట్టుకొని నగలు పెట్టుకొని వెళ్తే అమ్మ సంతోషిస్తుంది'' అని శారద అనుకొంది. కానీ బీరువా తాళం చెవులు కనిపించి చావలేదు. హడావుడిగా వెతికింది. బాగ్‌లో లేవు, దిండుకింద లేవు! కంగారు పెరిగింది.

గౌతమ్ వచ్చాడు ''ఏమిటమ్మా వెతుకుతున్నావ్?'' అని అడిగాడు. ''బీరువా తాళం చెవులురా!'' అని శారద సమాధానం చెప్పి ''నువ్వేమన్నా చూసావా?'' అని గౌతమ్‌ని అడిగింది.

''ఆగు ఆలోచించి చెప్తాను'' అని గౌతమ్ కళ్లు మూసుకున్నాడు.

''ఆ చూసాను. అవి దిండుకింద ఉన్నాయి'' అన్నాడు కళ్లు తెరిచి.

''లేవురా! ఇందాకా అక్కడ చూసాను'' అంది శారద.

''దిండు కింద అంటే దిండు కింద ఉన్న దుప్పటి కింద. నాకు కనిపిస్తేను! ఉన్నాయి ఇంకోసారి చూడు'' అన్నాడు గౌతమ్.

శారద ఎందుకైనా మంచిదని చూసింది. తాళం



సుబ్బా
రావు కొత్తగా ఇల్లు
కట్టాడు. అతని ఫ్రెండ్
రామారావు ఇల్లు చూడ్డానికి వచ్చాడు.
పూజా గదిలో దేవుళ్ళ ఫోటోలతోపాటు
ఒక పులి ఫోటో కూడా కనిపించింది.
''ఇదేంటి'' అని అడిగాడు రామారావు
''అది మా దూరపు బంధువులని తినేసింది
'' చెప్పాడు సుబ్బారావు.
''అయితే''
''ఈ ఆస్తి ఆ బంధువుల
చలవే ''

చెవులు కనిపించాయి. శారద తయారై వచ్చేసరికి గౌతమ్ డ్రాయర్లో సర్ది ఉన్న బట్టలన్నీ తీసి కింద పోగులు పెడ్తున్నాడు.

''చచ్చీ చెడీ సర్దాను. అన్నీ పీకి పోగులు పెడ్తున్నావ్'' అంది శారద కోపంగా.

''ముల్లు పీకిన కోతి కథలో కోతివి అయ్యుంటావు కిందటి జన్మలో కోతివెధవా!'' అని ఆపైన తిట్టింది.

''అన్నీ పీకి చూసే అలవాటుంది కనకే నీ తాళం చెవులు వాడికంట పడుంటాయి ఇవాళో! నిన్నో!'' అని అమ్మమ్మ వాడిని వెనక వేసుకొని వచ్చింది.

గౌతమ్ ఆ బోర్లించిన వాటిలోంచి తనకి వారం రోజులుగా కనిపించని రిస్టువాచీని విజయ గర్వంతో తీసి, బట్టలన్నీ డ్రాయర్లో కుక్కాడు. అప్పుడు తీరుబడిగా అమ్మమ్మని అడిగాడు.

''అమ్మమ్మా! నేను కోతినైతే నా పేరెంట్స్ ఏమై ఉండాలి?'' అంటూ

''మీ నాన్న సంగతి తెలియదు. మీ అమ్మ మాత్రం కోతే'' అంది అమ్మమ్మ.

''అమ్మా నేను కోతినైతే నన్ను కన్నతల్లి ఏమై ఉండాలి?'' అని అడిగింది శారద. అమ్మమ్మ సమాధానం చెప్పలేదు.

ఆ తర్వాత గౌతమ్ కనిపించని వస్తువులెక్కడున్నాయో సునాయసంగా చెప్పగలుగుతున్నాడు. దానివల్ల ఇంట్లో పరపతి పెరిగినా చేసిన హోమ్ వర్క్ స్కూలుకి తీసుకు వెళ్లటం మర్చిపోయి తిట్లు తింటూనే ఉన్నాడు.

''ఏరా హోమ్ వర్క్ ఎందుకు తీసుకు వెళ్లలేదు? ఇన్ని కనిపిస్తున్నాయి కదా నీకు. నీ పుస్తకాలు ఎక్కడున్నాయో కనపడవా!'' అంటూ శారద నిలదీసింది గౌతమ్‌ని.

''కనపడకపోవడమనే క్వెచ్చన్ లేదు. గుర్తుంటే కళ్లు మూసుకొన్నా కనిపిస్తాయి. గుర్తుకురాలేదు అంతే!'' గౌతమ్ చాలా విశ్వాసంతో తలెగరేస్తూ చెప్పాడు.

''వీడికి కొంచెం తలబిరుసుతనం వచ్చింది'' అంది శారద.

''పోలికలెక్కడిపోతాయి'' అంది అమ్మమ్మ.

''మరే'' అంది అమ్మ.

''మరీ చిన్న అంతరం పెద్ద అంతరం లేకుండా పోతోందీ ఇంట్లో'' అంది అమ్మమ్మ.

డిసెంబర్ నెల వచ్చింది. గౌతమ్‌కి పరీక్షలు వచ్చాయి. మొదటి పరీక్ష రేపనగా గౌతమ్ క్లాస్‌మేట్ శ్రీనివాస్ గౌతమ్‌తో సాయంత్రం క్రికెట్ ఆడటం అయిపోయాక ''రేపు పరీక్షలో ఏం ప్రశ్నలు వస్తాయో కదా!'' అన్నాడు.

గౌతమ్ ఆలోచనలో పడ్డాడు. ఆలోచిస్తూ కళ్లు మూసుకొన్నాడు. కొన్ని ప్రశ్నలు తట్టాయి. అవి బయటికి చెప్పాడు.

ఆ తరువాత ఇద్దరూ కలిసి ఆ ప్రశ్నలకి సమాధానాలు ఆలోచించారు.

మర్నాడు ఆశ్చర్యకరంగా ఆ ప్రశ్నలన్నీ పరీక్షలో వచ్చాయి. ఇద్దరూ పరీక్ష బాగానే వ్రాసారు.

''ఒరేయి గౌతమ్! నువ్వు చెప్పిన ప్రశ్నలన్నీ వచ్చాయిరా'' అన్నాడు శ్రీనివాస్‌తో పాటు ఆ సాయంత్రం గౌతమ్ దగ్గరికి వచ్చాడు. వాళ్లు ''రేపే ప్రశ్నలు వస్తాయో కాస్త ఆలోచించి చెప్పరా!'' అని అడిగారు. వాళ్లిద్దరు అల్లా అడగటం గౌతమ్‌కి గర్వం కలిగించింది.

''లెట్‌మీ థింక్'' అంటూ కళ్లు మూసుకొని ఆలోచనలో పడ్డాడు గౌతమ్.

గౌతమ్ ఒక ప్రశ్న చెప్పాడు.

''ఛ రేపు మనకి మేథ్సురా పరీక్ష! సోషల్ స్టడీస్ కాదు'' అన్నాడు శ్రీనివాస్.

''వీడికి ఏ రోజు ఏ పరీక్షో కూడా గుర్తుండదు కనీసం. వీడు క్వెచ్చన్లు గెస్ చేయడం మనం నమ్మటం!'' అన్నాడు నరేన్.

గౌతమ్ ''సారీ! ఈరోజు మొత్తం పేపర్ గెస్ చేస్తాను చూడండి'' అంటూ కళ్లు మూసుకొన్నాడు.

తరువాత గౌతమ్ చెప్పిన ప్రశ్నలన్నీ వాళ్లు కాయితం మీద వ్రాసారు. తరువాత ముగ్గురు కూర్చుని పేపర్‌ని సాల్వుచేసారు.

మూడో పరీక్ష అయ్యేసరికి గౌతమ్‌కి పరీక్షకి ముందరే ప్రశ్నలు తెలిసిపోతున్నాయన్న వార్త శ్రీనివాస్ నుంచి ఆదిత్యకి, నరేన్ నుంచి భార్గవ్‌కి వాళ్లనుంచి మరోకళ్లకి పాకుతూ పోయి క్లాసంతటికి పాకిపోయింది. నాలుగు, అయిదు, ఆరు పేపర్లు అందరు బాగా వ్రాయటంతోపాటు త్వరగా టైముకి ముందే పూర్తి చేసి ఆన్సరు పేపర్లు ఇచ్చేసి వెళ్లిపోతుంటే మేస్టర్లు ఆశ్చర్యపోయి చూసారు.

పేపర్లు దిద్దాక వాళ్ల అనుమానం బలపడింది. క్లాసులో ఎవరికి 60 శాతం మార్కులకి తక్కువ రాకపోవటంతో.

మేస్టర్లు కూపీలాగారు. డొంకంతా కదిలింది. గౌతమ్ పేపర్లు లీక్ చేసాడని అర్థం చేసుకొని హెడ్ మాస్టర్‌కి చెప్పారు. ఆయన గౌతమ్‌ని పిలిచాడు.

''నీకు క్వెచ్చన్ పేపర్లు ఎవరిచ్చారు? మేస్టర్లా, క్లర్కులా, ప్యూన్లా?''

'' ఎవరూ ఇవ్వలేదు'' గౌతమ్ నిజాయితీగా జవాబు చెప్పాడు.

''మరి నీకు క్వెచ్చన్ పేపర్లు ముందరే ఎల్లా తెలిసాయి?''

''అవి నాకు కనిపించాయి''

''ఎక్కడ కనిపించాయి? ఎల్లాకనిపించాయి?''

''నాకు మా ఇంటి దగ్గరే కనిపించాయి. నేను కళ్లు మూసుకొని చూస్తే కనిపించాయి''

''అంటే మీ ఇంట్లో వాళ్లే నువ్వు కళ్లు మూసుకొన్నప్పుడు తెచ్చి నీ ఎదురుగా ఉంచుతున్నారన్నమాట! అవి నువ్వు కళ్లు తెరిచి చూస్తావన్నమాట!''

''కాదు, అవి కళ్లు తెరిస్తే కనిపించవు. కళ్లు మూసుకొని నేను చెప్తూ ఉంటే నా ఫ్రెండ్స్ వాటిని రాసారు.''

''వాళ్లెవరు?''

''శ్రీనివాస్, నరేన్, ఆదిత్య, భార్గవ్॥

హెడ్‌మాస్టర్ వారిని పిలిచి గదమాయించాడు. వాళ్లు ''గౌతమ్ కళ్లు మూసుకొని అప్పచెప్తే మేం రాసాం అంతే!'' అన్నారు.

అంటే గౌతమ్ పేపర్లు కంఠతాపడ్తున్నాడన్నమాట. కొందరు అప్పచెప్పాలంటే కళ్లు మూసుకొంటారు. గౌతమ్‌కి అలవాటుందన్న మాట. అంటే గౌతమ్‌కి పేపర్లు చూసే అవకాశం ఎవరో కల్పిస్తున్నారు!

హెడ్‌మాస్టర్ శారదకి ఫోన్‌చేసి ''మీ గౌతమ్ ద్వారా పేపర్లు లీక్ అయ్యాయి. అతనికి సంబంధించిన పెద్దవాళ్లు వాటిని సంపాదించి ఉంటారని, వాటిని ప్రాబబుల్ క్వెచ్చన్స్‌గా అతనికిచ్చి ఉంటారని ఊహిస్తున్నాం. దీనికి మీ సమాధానం కావాలి. ఐవిల్ సెండ్ ద నెససరీ మెమో'' అని చెప్పాడు.

శారదకి మొదటిసారిగా అనుమానం కలిగింది. గౌతమ్‌కి దివ్య దృష్టిగాని లేదు కదా! శారద తండ్రి దగ్గరకు వెళ్లి గౌతమ్ కెనడాలో ఇల పాకడానికి చేస్తున్న ప్రయత్నాల గురించి, పద్మ ఉత్తరం చేరకముందే చెప్పడం, చిప్స్ తాను కొని తెచ్చిన విషయం వాడికి ముందే తెలియటం, తాళం చెవులు మొదలైన వస్తువులు కనపడక వెతుక్కుంటుంటే వాడు సునాయసంగా ఎక్కడున్నాయో చెప్పటం చెప్పింది. ''బహుశా వాడికి దివ్య దృష్టి ఉన్న విషయం వాడికే తెలియదేమో! వాడికి ఉన్న ఆ శక్తి వల్ల పరీక్ష పేపర్లలోని ప్రశ్నలు తెలిసి ఉండవచ్చు కదా!'' అంటూ తన అనుమానం శారద తండ్రి దగ్గర వ్యక్త పరిచింది.

గౌతమ్ తాత ''అయి ఉండవచ్చు. హెడ్‌మాస్టర్‌కి ఏ సమాధానం ఇస్తావ్?'' అని అడిగాడు.

''నిజమే చెప్తాను'' అంది శారద.

తాత కాస్సేపు ఆలోచించాడు. అది మంచి పనిలా అనిపించడం లేదు.

''శారదా! నిజం చెప్పి ఇప్పటికి గండం తప్పించుకొన్నా, అంతకంటే



## ఫీలింగ్స్ పలకవు

**కు**ర్రాళ్ళను కలల్లో తేలించే కత్రినా తన 15వ ఏటనుంచే మోడలింగ్ చేస్తూ వుంది. కాని ఇప్పటికీ కెమెరా ముందు నిలబడాలంటే కొత్తగానే వుంటుందట! కత్రినా తండ్రి కాశ్మీరీ, తల్లి బ్రిటిష్ దేశస్థురాలు. పక్కా ఇండియన్ లాగా కనిపించే ఈ సుందరి కేవలం మోడలింగ్ కోసమే ముంబయి వచ్చింది. బాలీవుడ్‌లో స్థిరపడిపోయింది. ఇప్పుడు రాంగోపాల్‌వర్మ సినిమాలో కత్రినా నటిస్తూ వుంది. మెరుపు తీగలా వుండే కత్రినా మొహంలో భావాలు పలకవు. దీనికి కారణం తనకు భాష రాకపోవడమేనని ఆమె అంటోంది. మల్లీశ్వరిలో కత్రినాను చూసి తెలుగు ప్రేక్షకులు నిరాశపడ్డానికి కూడా ఇదే కారణమేమో!

పెద్ద గండాలని కొని తెచ్చు' ంటావేమో భవిష్యత్తులో'' అన్నాడు.

''ఇంతకంటే పెద్దవా!'' శారద ఆశ్చర్యంగా అడిగింది.

'' ఆ పెద్దవే. తెలుగు సినిమాల్లో నాగూ, జగ్గూలని ఇంటర్‌నేషనల్ క్రిమినల్స్ తాలూకు సైడ్ కిల్లర్స్ ఉంటారు కదా! వాళ్ల పనేమిటి? రకరకాల సైంటిస్టులను ఫార్ములాల కోసం ఎత్తుకుపోయి నిర్బంధించటం, హీరో హీరోయిన్ల అమ్మా నాన్నలని నిధి నిక్షేపాలెక్కడున్నాయో తెలుసుకోడం కోసం హింసించడం, నాలుగు రాళ్లు సంపాదించుకొందామనుకొని కక్కుర్తి పడ్డవాళ్ల చేత కొండ గుహల్లో ఇటూ అటూ రాళ్లు మోయించటం...''

''నాన్నా బీ సీరియస్'' అంది శారద తండ్రి ధోరణికి అడ్డుకొడ్తూ.

''ఒకే. ఐవిల్ కమ్‌టుది పాయింట్. గౌతమ్‌కి నిజంగా ఆ శక్తి ఉండి దాన్ని మనం బహిరంగం చేస్తే, క్రిమినల్ ముఠాలు వీడినెత్తుకుపోయి ఫార్ములాలు నిధి నిక్షేపాలు చూసి చెప్పమని నిర్బంధిస్తారు. అందుకని మనం ఆ విషయం ఎవరికీ చెప్పవద్దు'' అన్నాడు తాత.

''మరి స్కూలు విషయం ఏం చేద్దాం?'' అని ఆందోళనగా అడిగింది శారద.

''ఏదో ఒకటి చేస్తాను నేనే! వెళ్లి హెడ్‌మాస్టర్‌తో మాట్లాడ్తాను. పరీక్షల్లో లీకేజీ విషయాలు నా నలభై సంవత్సరాల టీచింగ్ కెరీర్‌లో చాలాసార్లు అనుభవంలోకి వచ్చాయి. నాకు వదిలెయ్''

మర్నాడు తాత స్కూలుకి వెళ్లాడు. గౌతమ్ తాతని, హెడ్‌మాస్టరు పిలిచారు. తాత వివరించటం మొదలుపెట్టాడు.

''హెడ్ మాస్టర్‌గారూ! మీరు క్వెచ్చన్ పేపర్లకి స్టెన్సిల్స్ కట్‌చేసి, డూప్లికేట్ చేయిస్తారనుకొంటాను''

''అవును'' అన్నాడు హెడ్‌మాస్టర్.

''స్టెన్సిల్ చేసేముందు స్టెన్సిల్‌కి ఉన్న కార్బన్ షీట్లు చింపాలి కదా!''

''డూప్లికేట్ చేసే ప్యూన్ వాటిని చింపుతాడు. సైక్లోస్టైలింగ్ కన్‌సర్న్‌డ్ టీచర్ పర్యవేక్షణలో జరుగుతుంది. కాపీలు తీసాక కట్ అయిన స్టెన్సిల్, డూప్లికేట్ కాపీలు కవర్‌లో పెట్టి సీల్ చేసి పరీక్షనాడు ఓపెన్ చేస్తాం''

''మీరు మర్చిపోయిన విషయం ఒకటి ఉంది. చింపి వేరు చేసిన కార్బన్ షీట్లు డిస్ట్రాయ్ చెయ్యాలన్నది''

''మీరు కూడా టీచింగ్ ప్రొఫెషన్‌లో ఉండి రిటైరయ్యారా?'' హెడ్‌మాస్టర్ గౌరవంగా అడిగాడు.

''అవును. ఇంతకూ, మీ ప్యూన్ వాటినేం చేస్తాడు?''

హెడ్‌మాస్టర్ ప్యూన్‌ని పిలిచి అడిగాడు.

''తగలబెడ్తాను.

''ఎక్కడ తగలబెడ్తావు?'' గౌతమ్ తాత అడిగాడు.

''స్కూల్ బయట చెత్త కుండీ దగ్గర'' ప్యూన్



'**అం**దరూ శ్రోత్రీయులే! కాని చేపల బుట్ట మాయమైందని' సామెత.
చాలా పెద్దమనుషులు, గౌరవనీయులు బసచేసే ఒక స్టార్ హోటల్ గదుల్లో వేలాడదీసిన విజ్ఞప్తి ఇలా వుంది.
'దయచేసి ఇక్కడి తువ్వాళ్లు, చెంచాలు, ప్లేట్లు వగైరాలను పొరబాటున గాని, కావాలని గాని మీ సామానుతోపాటు సర్దకండి. మీరు నిజంగా పెద్దమనుషులైతే యీ విజ్ఞప్తిని మీరు చదవకండి.'
– హోటల్ యాజమాన్యం

కొంచెం బెదురుతూ చెప్పాడు.

''అవి పూర్తిగా కాలేవరకు వుండి,అవి పూర్తిగా కాలిపోయాయి అని రూఢీ చేసుకొని వెళ్తావా?''

ప్యూన్ ఇబ్బంది పడ్డాడు ''మామూలుగా వెళ్తాను. కానీ ఈసారి పని ఉండి అంటించి వెళ్లిపోయాను''

అదే గౌతమ్ తాతకి కావలసిన జవాబు.

''సర్! మీవాడు అంటించిన చెత్త కాగితాలు కాలిపోయాయి. బోర్లించినప్పుడు దూరంగా పడ్డ కార్బన్ షీట్లు అంటుకోలేదు. మా ఆవిడ ఏదో ట్రేస్ చేసుకోవడానికి కార్బన్ షీట్లు కావాలంది. నేను మార్నింగ్ వాక్‌కి వచ్చినప్పుడీ కాలని కార్బన్ షీట్లు నాకంట పడ్డాయి. అవి తీసి సాపుచేసి చూస్తే అవి గౌతమ్ పరీక్షాపత్రాలని తెలిసింది. ఆ కార్బన్ షీట్లు వెలుతురుకి ఎదురుగ పెడ్తే అక్షరాలు కనిపిస్తాయి కదా! ఆ విధంగా నాకు ప్రశ్నలు తెలిసాయి. నేను గౌతమ్‌కి ఈ ప్రశ్నలకి మరికొన్ని ప్రశ్నలు జోడించి, ఇవి ఇంపార్టెంట్ ప్రశ్నలు జాగ్రత్తగా చదవరా అని చెప్పాను. అవి వాడి స్నేహితులకి వాళ్ల క్లాసంతటికి తెలిసి ఉంటాయి. అందులో గౌతమ్ తప్పేం లేదు. తప్పు నాది క్షమించండి'' అన్నాడు తాత.

''మీరు టీచరై ఉండి ఇలా ప్రవర్తించటం చాలా అసహ్యంగా ఉంది'' అన్నాడు హెడ్‌మాస్టర్.

''నా వల్లగాని గౌతమ్ వల్ల గాని మళ్లీ ఇటువంటి పొరపాటు జరగదు. ఈ సారికి మా ఇద్దర్నీ క్షమించండి'' అన్నాడు తాత.

హెడ్‌మాస్టర్ విధిలేక ఒప్పుకున్నాడు. అందులో తమ స్కూలు తప్పు కూడా ఉండడం వల్ల డూప్లికేట్ చేసే ప్యూనిని ఇకనుంచి ఆ కార్బన్‌లు తన సమక్షంలో తగలబెట్టమని చెప్పాడు.

జరిగింది తాత శారదతో చెప్పాడు. జరిగినదాంట్లో ఎవరి తప్పూ లేకపోయినా తన తండ్రి గౌతమ్ క్షేమం దృష్ట్యా దోషిత్వం స్వీకరించాడు. మచ్చలేని ఉపాధ్యాయుడుగా పేరుపొందిన తన తండ్రి అల్లా చేయాల్సి రావటం శారదకి బాధ వేసింది.

అయితే తాత శారదతో ''గౌతమ్‌ని నేను టాకిల్ చేస్తాను. నాకు వదిలిపెట్టు'' అన్నాడు.

ఆదివారం మధ్యాహ్నం అమ్మమ్మ పకోడీలు చేసి హాల్లో పెట్టింది.

''ఆ టీ.వీ ఆపేస్తే నేను గౌతమ్‌కి ఓ కథ చెప్తాను. మిగిలిన వాళ్లు అడ్డు తగలకుండా వినొచ్చు'' అన్నాడు తాత.

తాత ఎప్పుడో గానీ కథ చెప్పడు. తాత కథ చెప్తే వినటం గౌతమ్‌కిష్టం. గౌతమ్ టీ.వీ కట్టేసి వచ్చి కూర్చున్నాడు. శారద తన తండ్రి గౌతమ్ దగ్గర అసలు విషయం ఎల్లా ప్రస్తావిస్తాడోనని ఉత్కంఠతో కూర్చుంది. టీ.వీ ఆపినందుకు విసుక్కుంటూ అమ్మమ్మ కూర్చుంది.

''పూర్వం నీలుడు అనే ఒక చిన్న అబ్బాయి ఉండేవాడు. అబ్బాయి తండ్రి నిప్పులాంటివాడు. తల్లికి నీలుడంటే చాలా ఇష్టం. నీలుడికి ముద్దెక్కువై అల్లరి వచ్చింది. ఇంట్లోని వస్తువులన్నీ తీసుకువెళ్లి 'డామ్ పపీకా' అంటూ బావిలో పడేసేవాడు. అవి బావిలో పడి మునిగి అడుక్కిపోయేవి. అవి తియ్యాలంటే ఓ మనిషి స్వర్ణకమలంలో వెంకటేశ్ లాగా బావిలో దిగి ఊపిరి బిగబట్టి అడుక్కివెళ్లి ఆ వస్తువుల్ని వెతికి తీసి పైకి రావలసి వస్తూ వుండేది. ఆ రోజుల్లో ఏ వెంకటేశూ వాళ్ల కోసం దిగి తీసిపెట్టేవాడు కాదు.''

''ఎందుకంటే నీళ్లలో పడేసింది ఏ భాను ప్రియో కాదు కనక' అని ఉత్సాహంగా చెప్పాడు గౌతమ్.

''కరెక్ట్. అందుకని నీలుడు వాళ్ల నాన్నే, బావిలో దిగేవాడు ప్రతీసారి. చలికాలంలో చల్లటి నీళ్లల్లో దిగాలంటే ఆ నిప్పులాంటి తండ్రికి చాలా చలివేసేది ఎందుకు?''

''టెంపరేచర్ డిఫరెన్స్ బాడీకి నీళ్లకి మధ్య ఎక్కువ కనక' గౌతమ్ ఉత్సాహంగా జవాబు చెప్పాడు.

''నీకు సైన్స్ బాగా వచ్చురా!'' అని వీడికి ఎవరి పోలిక వచ్చిందంటావ్?'' అంటూ తాత అమ్మమ్మని అడిగాడు.

''నాది'' అంది అమ్మమ్మ.

''పోన్లే ఈసారికి నీదే అనుకొందాం. ఇంతకు నీలుడు వ్యవహారం నచ్చని వాళ్ల నాన్నకి నీలుడి మీద చాలా కోపం వచ్చిందోసారి''

''ఏదో మనిషన్నాక ఓసారి కోపం ఎవరికైనా వస్తుంది. ఇరవైనాలుగు గంటలు మీలాంటి వాళ్లు చిర్రుబుర్రు మంటారు ఎందుకనో!'' అంది అమ్మమ్మ.

''ఇంక నువ్వు మాట్లాడ్తే కథ ఆపేస్తాను. పకోడీలు తినటం మానేస్తాను. ఇక ఈ రాళ్లన్నీ రాముల వారి వంతెనలో పడేస్తాను జాగ్రత్త!''

''రాముల వారి వంతెనా! అదెక్కడినుంచి వచ్చింది?'' గౌతమ్ అడిగాడు.

''చెప్తాను ఆగు. వాళ్ల నాన్న నీలుడికి శాపం పెట్టబోయాడు. అప్పుడు నీలుడు వాళ్ల అమ్మ ఏడ్చింది. 'తండ్రి వరాలివ్వాలిగాని ఇల్లా శాపాలు పెట్టరాదు' అంది- సరే వీడు ఇక్కడినుంచి నీళ్లల్లో ఏమి పడేసినా అవి మునగవు తేల్తాయి! అని వరం ఇచ్చేసాడు.

అది నీలుడికి శాపంలా అనిపించింది. ఎందుకంటే వాడు బావిలో ఏం పడేసినా రాళ్లతో సహా నీళ్లమీద తేల్తుంటే వాళ్ల నాన్న బావిలోకి దిగకుండా గట్టుమీద నుంచే బొక్కెనతో తీయటం మొదలుపెట్టాడు. దాంతో వాడికి బావిలో వస్తువులు పడేసే ఆటలో ఇంటరెస్టుపోయింది.''

''నీలుడి ఫాదర్ ఉత్త స్పాయిల్డ్ స్పోర్ట్ అన్నమాట'' అన్నాడు గౌతమ్.

''అవున్రా! కాని నీలుడికున్న శక్తి రాములవారు వంతెన కడ్తున్నప్పుడు ఉపయోగపడింది. వంతెన కట్టడానికి కోతులు రాళ్లూ, హనుమంతుడు చిన్న చిన్న కొండలూ, సముద్రంలో పడెయ్యసాగారు. అవేమో బుడుంగుమంటూ నీళ్లలో మునిగి అడుక్కి పోసాగాయి. ఇల్లా చాలా రోజులు జరిగింది. ఇల్లా అయితే రాముడు వంతెన కట్టేదెప్పుడు! దాటే దెప్పుడు! సీతను తెచ్చేదెప్పుడు! కోతులకి మాత్రం ఇళ్లూ, వాకిళ్లూ లేవా! పెళ్లాలు, పిల్లలూ లేరా! వాళ్లు త్వరగా ఇళ్లకి వెళ్లకపోతే వాళ్ల పెళ్లాలు ఊరుకొంటారా?'' తాత నాటకీయంగా ఆగాడు.

''అందరూ నాలా ఊర్కోరు మొగుళ్లు ఊర్లట్టుకొని ఊరేగుతుంటే'' అంది అమ్మమ్మ.

'' ఉష్! అప్పుడు కోతులకి దూరంగా చేతుల్లో తలపెట్టుకొని కూర్చున్న నీలుడు కనిపించాడు. పిలవని పేరంటానికీ, వంతెన కట్టడానికీ పోరాదని అల్లా కూర్చున్నాడు. అతన్ని పిలిచి తాము తెచ్చిన బండల్ని అతని చేతుల మీదుగా సముద్రంలో వేయించాయి. అనుకొన్నట్టే బండలు నీటిమీద తేలాయి. కోతులు సంతోషంతో చప్పట్లు కొట్టాయి. నీలుడు గర్వపడ్డాడు కాని గాలిదేవుడికి బుద్ధి కుదురు లేదుకదా! ఒకసారి ఇటునుంచి అటుకి వీస్తే, మరోసారి అటునుంచి ఎటు వేపో వీచేవాడు. దాంతో రాళ్లు కొట్టుకుపోసాగాయి. అందులో కొన్ని నీటిలో నిలబడ్డ కోతులకి కొట్టుకువచ్చి గట్టిగా తగలటం మొదలుపెట్టాయి. నీలుడి శక్తి చేస్తున్న పనికి ఉపయోగపడలేదు.

అప్పుడు అందర్లో ముసలివాడు జాంబవంతుడు అన్నాడు కదా! నాయనా నీలా! శక్తి ఉండగానే చాలదు. దాన్ని అదుపులో పెట్టుకోడం రావాలి. అప్పుడు అది మంచికి ఉపయోగపడ్తుంది! అన్నాడు'' తాత కథ ఆపి,

''గౌతమ్ అణుశక్తి, ఆయుధశక్తిని సంపాదించిన అమెరికా వల్ల మంచి జరగలేదు. జపాన్‌లో, ఆఫ్ఘనిస్తాన్ ఇరాకీల్లో అమాయకుల్ని లక్షల్లో చంపడానికి మాత్రమే ఉపయోగపడింది. సాధించదలుచుకొంది శాంతీ సాధించింది గ్లోబల్ టెర్రరిజమూ'' అన్నాడు.

''అమెరికన్స్‌కి ఏరోగెన్సు ఎక్కువ'' అన్నాడు గౌతమ్.

''కరెక్ట్. నీలుడికి కూడా మొదట్లో అదే, రాళ్లు నీళ్లలో తేలినప్పుడు అటువంటి గర్వమే కలిగింది. అయితే దానివల్ల మంచిపని జరగాలంటే తనకి తన శక్తి మీద తనకి అదుపు కావాలని తెలిసింది. అదుపు కోసం ప్రయత్నించాడు. హనుమంతుడు రామ నామంలోని రెండక్షరాలు ట్రై చేయమన్నాడు.

ఒక రాయి మీద 'రా మరో దానిమీద 'మ' అంటూ రాసి పడేసాడు. నువ్వు కెమిస్ట్రీలో బాండింగ్ చదువుకొన్నావ్ కదా! అల్లాగా 'రా' అని రాసి ఉన్న రాయికి రెండు చేతులు 'మ' అని రాసి ఉన్న రాయికి రెండు చేతులు మో[illegible]వచ్చాయి.

'రా' రాయి చెరో [illegible] చరో 'మ' రాయిని పట్టుకొంటే 'మ' రాయి చేరో చేత్తో 'రా' రాయిని పట్టుకోసాగాయి. మంచి డిజైన్ తయార్లై నీటిమీద రాళ్లకట్టు, బల్లకట్టులా తేలి వంతెన పూర్తయింది. రాముడు దాటి సీతను తెచ్చుకొన్నాడు. కోతులు ఎవరింటికి వాళ్లు వెళ్లిపోయి సుఖంగా కాపురాలు చేసుకొన్నాయి'' అందరు నీలుడిని పొగిడారు.''

''ఇంతకు కథకి నీతేమిటి తాతా?'' గౌతమ్ సూటిగా ప్రశ్నించాడు.

''నువ్వు అమ్మ తాళం చెవులు ఎక్కడ పెట్టిందో, తాత కళ్లజోడు ఎక్కడ మర్చిపోయాడో చెప్తే అవి మంచి పనులు కనక నిన్ను పొగుడ్తారు. అమ్మమ్మ లడ్డూలు ఎక్కడ దాచిందో నువ్వు తెలుసుకొని తీసుకొని తింటే అవి నీకోసమే చేసింది కనక ఇటీజ్ స్టిల్ ఓ.కె. అదే నువ్వు ఎగ్జామ్ క్వెచ్చన్ పేపర్లు తెలుసుకొని చెప్తే, రాళ్లు కొట్టుకు వచ్చి కోతులకి తగిలినట్టు వాటి దెబ్బ మీకు తగిలింది. అందుకని మనకున్న ఏ శక్తినైనా మనం కంట్రోల్‌లో ఉంచుకోడం నేర్చుకోవాలి. లేకపోతే ఇంటర్‌నెట్‌లో అడ్డమైనవి కనిపించినట్టే, నీ సెర్చింజన్‌కి ప్రమాదకరమైనవి దొరకవచ్చు. నీకు ప్రమాదం జరగవచ్చు. అందుకని అడ్డమైన వాటి గురించి ఇంకోళ్లు అడిగినా నువ్వు ఆలోచించకు. రాముడు నిన్ను రక్షిస్తాడు'' అని వివరించాడు తాత.

''అల్లాగే తాత. ఐవిల్ ట్రై'' అన్నాడు గౌతమ్.

''ఏమిటో గందరగోళంగా ఉంది'' అంది అమ్మమ్మ.

''థాంక్యూ పాపా!! అంది శారద.

★

